ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్టేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ ఆదివారం 15-03-2026 సంపుటి : 1 సంచిక :267 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



- స్టాక్ మార్కెట్లో బ్లాక్ ఫ్రైడే.. ఒక్కరోజే రూ. 10 లక్షల కోట్లు ఆవిరి!
- 1470 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్, 488 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- అన్ని రంగాల్లో అమ్మకాల ఒత్తిడి, మెటల్ షేర్లు భారీగా పతనం

## పానిక్ బుకింగ్స్ వద్దు

- దేశంలో వంటగ్యాస్ కొరత లేదు
- ప్రజలు ఆందోళన చెందొద్దని కేంద్ర





# కాంగ్రెస్ అన్నీ స్వార్థంతో చేసుకున్న ఒప్పందాలే

- రెండు రోజుల అసోం పర్యటనలో ప్రధాని మోడీ
- రూ.4,570 కోట్లు విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం
- మూడు కొత్త రైలు సర్వీసులకు జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోడీ

ఈశాన్య రాష్ట్రాల్లో శాశ్వతంగా శాంతిస్థాపనకు బీజేపీ చర్యలు చేపట్టిందని, కానీ స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ వివిధ ఒప్పందాలు చేసుకుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. బాంబు పేలుళ్లు, తుపాకీ కాల్పుల మోతలు గతంలో ఈశాన్య రాష్ట్రాల్లో వినిపించేవని, కానీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు వచ్చాక ఇక్కడి పరిస్థితి మారిపోయిందని ఆయన తెలిపారు. ఇప్పుడు అసోం రాష్ట్రం శాంతి, అభివృద్ధిలలో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తోందన్నారు. అసోంలోని కోక్రఝర్ జిల్లాలో బీజేపీ ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించి గువహటి నుంచి ప్రధాని మోదీ వర్చువల్గా ప్రసంగించారు. కోక్రఝర్లో జరిగే సభకు మోదీ వెళ్లాల్సి ఉండగా, అకస్మాత్తుగా వర్షం కురవడంతో ఆయన ప్రయాణానికి ఆటంకం కలిగింది. స్థానికుల భూములను చొరబాటుదారులకు కట్టబెట్టడం ద్వారా భారత జాతీయ భద్రతను కాంగ్రెస్ పార్టీ ప్రమాదంలోకి నెడుతోందని మోదీ విమర్శించారు.

## 6 నెలల్లో స్థానిక ఎన్నికలు..

# సిద్ధంకండి..



ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే ఆరు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని భావిస్తూ, మంత్రులు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. అమరావతిలో జరిగిన సమావేశంలో మంత్రులతో సీఎం ఈ విషయంపై చర్చించారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమర్థంగా వివరించడంలో మనం కొంత వెనుకబడ్డామని ఆయన పేర్కొన్నారు.

ప్రజల్లో ఎక్కువగా తిరుగుతూ ప్రభుత్వ పనులను వారికి తెలియజేయాలని, క్షేత్రస్థాయి పర్యటనలను మరింత పెంచాలని మంత్రులకు సూచించారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందుగానే ప్రణాళికలు రూపొందించి, శాఖలపై మరింత పట్టు సాధించాలని కూడా ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడం ద్వారా ఎన్నికలకు సిద్ధం కావాలని నిన్న జరిగిన కేబినెట్ సమావేశంలో మంత్రులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించినట్లు సమాచారం.



### గిరిజనులు ఇబ్బంది పడుతుంటే

## తట్టుకోలేకపోయా

గిరిజనుల కష్టాలను చూసి రహదారుల నిర్మాణానికి ముందుకొచ్చామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అల్లూరి జిల్లా నందిగరువులో గిరిజనులతో పవన్ కల్యాణ్ మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు.

గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వం కనీసం సమస్యలు విన్న పరిస్థితులు కూడా లేవన్నారు ముచ్చటించారు.

### మధ్యాహ్న భోజనం బాగాలేకపోతే

## కఠిన చర్యలు తప్పవు..



పిల్లలకు బంగారు భవిష్యత్తు ఉన్నందున పాఠశాలల్లో అందించే మధ్యాహ్న భోజనం రుచి, శుచిత, నాణ్యత, పోషక విలువలు తగ్గితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హెచ్చరించారు.

ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టణంలోని తారకరామానగర్ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం బాగాలేదని జరిగిన ఘటనపై విద్యాశాఖ అధికారులతో మంత్రి ఫోన్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

## అమెరికాలో ఏ తెలుగువాడికి కష్టం వచ్చినా జయరాం ముందుంటారు



ఏపీ ప్రభుత్వ ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన కోమటి జయరాం అభినందన సభ ఘనంగా జరిగింది. విజయవాడలోని పోరంకి మురళీ రిసార్ట్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణతో పాటు పలువురు కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

## ఆడ్వాణీని కలిసిన వెంకయ్యనాయుడు



మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు శుక్రవారం తన రాజకీయ గురువు, మాజీ ఉపప్రధాని ఎల్‌కే ఆడ్వాణీని కలిశారు. అటల్ స్మృతిన్యాస్ సొసైటీ అధ్యక్ష హోదాలో ఆ సంస్థ కార్యకలాపాల విస్తృతిపై చర్చించేందుకు ఢిల్లీ వచ్చిన ఆయన ఆడ్వాణీ నివాసానికి వెళ్లి ఆయనతో మర్యాదపూర్వంగా భేటీ అయ్యారు. "నా ప్రజా జీవితంపై ఆడ్వాణీ ప్రభావం చాలా ఉంది.

## ఆ రెండు 'ఎల్పీజీ' నౌకలు హార్మూజ్ దాటాయి



హార్మూజ్ జలసంధికి ఇరువైపులా వందలాది నౌకలు చిక్కుకుపోగా.. ఈ మార్గంలో భారత నౌకలు వెళ్లేందుకు అనుమతిస్తామని ఇరాన్ పేర్కొన్న విషయం తెలిసిందే. ఈక్రమంలో రెండు భారత జెండాలు ఉన్న ఎల్పీజీ నౌకలు శనివారం ఉదయం సురక్షితంగా హార్మూజ్ జలసంధిని దాటాయని భారత ప్రభుత్వం వెల్లడించింది.

# ఘనంగా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ లో పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు
- వేలేరుపాడు మండలం అధ్యక్షులు గణేషుల ఆదినారాయణ
- కుక్కునూరు మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల కేంద్రంలోని స్థానిక గడ్డమనగు కాంప్లెక్స్‌లో శనివారం జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హాజరై జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి అక్కడికి హాజరైన జనసైనికులకు మరియు నాయకులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ జనసేన పార్టీ స్థాపకుడు పవన్ కళ్యాణ్ ప్రజాసేవే లక్ష్యంగా, స్వచ్ఛమైన రాజకీయాల కోసం ఈ పార్టీని స్థాపించారని అన్నారు. సాధారణ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, యువతకు అవకాశాలు కల్పించడం, సామాజిక న్యాయం కోసం పోరాడడం జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గత 13 సంవత్సరాలుగా ఎన్నో సవాళ్లు, కష్టాలను ఎదుర్కొంటూ కూడా జనసేన పార్టీ ప్రజల మద్దతుతో మరింత బలంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అలాగే జనసేన పార్టీ సిద్ధాంతాలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లాలని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. వేలేరుపాడు మండలంలో... జనసేన పార్టీ మండల అధ్యక్షులు గణేశులు ఆదినారాయణ జెండా ఆవిష్కరణ గావించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాచర్ల వెంకటేశ్వర్లు, వీర మహిళలు పోడియం తులసి పాలేటి శ్రీదేవి మాచర్ల లక్ష్మి జనసేన నాయకులు దేవిరెడ్డి సుధాకర్, కోడూరి నాగు, మంచర్ల సమ్మయ్య, ఎం ఏ షాను, సోషల్ మీడియా ఇన్చార్జి క్రాంతికుమార్, రాయల రవికుమార్ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కుక్కునూరు లో... జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు (నాగు) హాజరయ్యారు. ఆ వేడుకల్లో అందరితో స్వీట్లు పంచుకున్నారు. ఈ సంధర్భంగా సాగిన మోటార్ సైకిల్ ర్యాలీ ఆద్యంతం పార్టీ నినాదాలతో మారుమోగింది. జనసేన మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని, జనసేన కార్యకర్తలు ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను నాయకులకు తెలియజేయాలని, సమిష్టిగా కృషి చేసి పార్టీ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. పార్టీ ఉపాధ్యక్షులు మోదంపురి వెంకన్న బాబు, గ్రామ కన్వీనర్ లు సీతారామయ్య కోటి, నూకల వినోద్, గడిగ వెంకటేశ్వర్లు , ఆవుల శ్రీను గాడిద దినేష్ కిరణ్ ,దామరచర్ల నవీన్, పసుపులేటి ముదిగొండ ,రఫీ చేరవెల్లి ధనస్వామి,సాయి,లక్ష్మణ స్వామి ,నాగరాజు ,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు



# దెందులూరు ప్రజల దాహార్తిని తీర్చటమే ధ్యేయం

- రూ.250 కోట్లతో బృహత్తర ప్రణాళిక

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**



ఈనెల 18వ తేదీన జరగనున్న సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి , నిధులు మంజూరుకు కృషి చేయనున్నట్లు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ హామి నిచ్చారు. పెదవేగి మండలం దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం పలువురు నియోజకవర్గ కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలను, పలు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే వాటిని పరిశీలించి సత్వరమే చర్యలు చేపట్టేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో దెందులూరు నియోజకవర్గం ముందుకు నడిపిస్తూ, సుదీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సైతం పరిష్కరిస్తూ సుపరిపాలన అందిస్తున్నామని తెలిపారు. ఈనెల 18వ తేదీన ముఖ్యమంత్రి, ఏలూరు ఎంపీ శ్రీ పుట్ట మహేష్ యాదవ్,జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, మంత్రి కొలుసు పార్థసారధి సహా జిల్లాలోని సహచర శాసనసభ్యులతో కలిసి జరగనున్న ప్రత్యేక సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో దెందులూరు, పెదపాడు, ఏలూరు రూరల్ మండల ప్రజల త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రూ. 250 కోట్ల రూపాయలతో పోలవరం రైట్ కెనాల్ నుంచి ప్రతి ఇంటికి కూడా సురక్షితమైన త్రాగునీటిని అందించేందుకు చర్యలు చేపట్టేలా ముఖ్యమంత్రి దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

# అన్నదాతకు అండగా ఎన్డీయే కూటమి ఉందంటున్న టీడీపీ శ్రేణులు

**శ్రీకాళహస్తి, మార్చి- 14, గాయత్రి వార్తలు రిపోర్టర్ : మునిరత్నం**

భారత ప్రధాని నరేంద్ర మోదీ యొక్క సహకారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పం కలిసి రాష్ట్ర రైతాంగానికి మేలు చేసే విధంగా పలు కార్యక్రమాలు చేపడుతున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం... అన్నదాతలకు అండగా నిలుస్తున్నదని తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు. గత ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హామీని అమలు చేస్తూ నిన్నటి రోజు 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకంలో భాగంగా మూడో విడతగా అన్న దాతల ఖాతాలలో రూ. 6000 లు జమతో రైతన్న కుటుంబాల్లో ఉగాది ఆనందం వెల్లివిరిసిందని, మూడో విడతగా రూ. 6,000 జమతో సంవత్సరానికి రూ. 20,000 ఆర్థిక సాయం పూర్తి చేసి కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకోవడం ఆనందదాయకం అని హర్షం వ్యక్తం చేస్తూ, ఈరోజు శ్రీకాళహస్తి పట్టణ పొలిమేరలో ఉన్న పంట పొలాల్లో నిల్చుని ప్రధాని, సియం మరియు డిప్యూటీ సియం చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. 'అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్' పథకం కింద 2025-26 సంవత్సరానికి రైతు సోదర సోదరీమణులకు మొత్తంగా రూ 8,985.41 కోట్లు అందుతున్నాయి. ఇందులో రాష్ట్ర వాటాగా రూ. 6,560.18 కోట్లు, కేంద్ర వాటాగా రూ. 2,425.23 కోట్లు అందుతున్నాయని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో రాష్ట్రం నుంచి ఏడాదికి కేవలం రూ. 7,500 మాత్రమే రైతులకు అందేదని, ప్రస్తుత ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రూ14,000లు అందిస్తోందని, అంటే గతంతో పోలిస్తే రూ. 6,500 ఎక్కువ సాయం అందుతోందని తెలిపారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పలు సాగునీటి ప్రాజెక్టుల పనులు కూడా వేగవంతం అవుతున్నాయి. 2026 జూలై నాటికి వెలిగొండ ప్రాజెక్టును



పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారని, అలాగే పోలవరం ప్రాజెక్టును 2027లో జాతికి అంకితం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 'చేతల ప్రభుత్వం' మాత్రమే కాకుండా, 'మంచి ప్రభుత్వంగా' కూడా ప్రజల మన్ననలు పొందుతోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డా. జి. దశరథాచారి, గాలి చలపతి నాయుడు, వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు యం. సుబ్బయ్య, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం. ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకుడు తీర్థం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులకు పరీక్ష కిట్ల పంపిణీ

- టిడిపి మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు (నాగు) చేతుల మీదుగా అందజేత

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**



సీబీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుకునూరు మండలంలో 7 ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 270 మంది విద్యార్థులకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మునలిశెట్టి నాగేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారి గిరి భగవాన్ దాస్ చేతుల మీదుగా పరీక్ష కిట్లు అందజేయడం జరిగింది. ఏజెన్సీ మండలాల్లో విద్యార్థులకు పరీక్ష కిట్లను( ఫ్యాడ్, పెన్ను, పెన్సిల్, స్కెల్ ) ఇవ్వడం ఒక మంచి పరిణామమని విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని నాగు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంఈఓ విద్యార్థి జీవితంలో పదవ తరగతి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. క్రమశిక్షణతో చదువుతూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా ఉన్నత చదువులు చదివి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.

# జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన కొట్టే సాయి ప్రసాద్

**శ్రీకాళహస్తి, మార్చి 14, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్**

మార్చి 14, 2014న స్థాపించబడిన జనసేన పార్టీ 12 సంవత్సరాల ప్రస్థానాన్ని పూర్తిచేసుకుని 13వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తిలో కూడా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ ముఖ్యంగా పాల్గొని పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ స్థాపకుడు పవన్ కళ్యాణ్ సమాజంలో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో




కొద్దిమంది సహచరులతో ప్రారంభించిన జనసేన పార్టీ ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నదన్నారు. పార్టీ ప్రారంభ దశలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ సిద్ధాంతాలకు కట్టుబడి ముందుకు సాగిందని తెలిపారు. రైతులు, పేదలు, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎప్పటికప్పుడు పోరాడుతూ వచ్చిందని గుర్తుచేశారు. ముఖ్యంగా ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం దేశ రాజకీయాల్లో అరుదైన ఉదాహరణగా నిలిచిందన్నారు. అలాగే 2024 ఎన్నికల్లో పోటీ చేసిన అసెంబ్లీ స్థానాల్లో వంద శాతం విజయాలు సాధించడం పార్టీ చరిత్రలో కీలక ఘట్టమని పేర్కొన్నారు. స్వలాభం కోసం కాకుండా సురాజ్యం కోసం జనసేన పార్టీ పుట్టిందని, సామాన్యుడి స్వరంగా నిలబడటం పార్టీ ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. పార్టీ స్థాపన నుంచి ఇప్పటివరకు కష్టపడి పనిచేసిన కార్యకర్తలే పార్టీకి బలమని చెబుతూ, భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా కార్యకర్తలు "జై జనసేన" నినాదాలతో ఉత్సాహంగా ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాన ఎన్నికల కమిషనర్ ను తొలగించాలంటూ ...

- 193మంది ఎంపి, రాజ్యసభ సభ్యులు సంతకం



**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ గారిని తొలగించాలనే నోటీసుపై 193 మంది ప్రతిపక్ష ఎంపీలు సంతకం చేశారు. సంతకం చేసిన వారిలో 130 మంది లోక్‌సభ ఎంపీలు, 63 మంది రాజ్యసభ ఎంపీలు ఉన్నారు. నిబంధనల ప్రకారం ఇటువంటి నోటీసుకు కనీసం 100 మంది లోక్‌సభ ఎంపీలు,50 మంది రాజ్యసభ ఎంపీలకు తగ్గకుండా సంతకం చేయాలి. అయితే అవసరమైన సంఖ్యకంటే ఎక్కువ మంది ఎంపీలు, రాజ్యసభ సభ్యులు ఈ నోటీసుకు మద్దతు ఇచ్చారు. భారతదేశ చరిత్రలో ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను తొలగించేందుకు ఇంత భారీ ఎత్తున అవిశ్వాస తీర్మానం ప్రారంభించడం ఇదే మొదటిసారి అని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# భారీగా తరలివచ్చిన ప్రజల మధ్య ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నూతన గృహప్రవేశం

**శ్రీకాళహస్తి, మార్చి 14,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్**





శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నూతనంగా నిర్మించిన ఇంటి గృహప్రవేశ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా గృహప్రవేశ పూజలు నిర్వహించగా, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే శ్రీకాళహస్తి నియోజకవర్గం నలుమూలల నుండి వేలాది మంది అభిమానులు తరలివచ్చి గృహప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన అతిథులు మరియు ప్రజలకు భోజన విందు ఏర్పాటు చేయగా, అందరూ ఆనందంగా పాల్గొన్నారు. ప్రజలు ఈ వేడుకను తమ సొంత ఇంటి కార్యక్రమంలా భావిస్తూ పాల్గొని ఎమ్మెల్యే కుటుంబానికి ఆశీర్వాదాలు అందించారు. భారీ సంఖ్యలో ప్రజలు హాజరవడంతో ఈ గృహప్రవేశ వేడుక శ్రీకాళహస్తి పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# పోలీస్ క్వార్టర్స్ లో పాము కలకలం

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**



చింతలపూడి పోలీస్ క్వార్టర్స్ లో త్రాచుపాము కలకలం రేపింది. గోడల మధ్యలో పాము ఉందని గ్రహించిన స్నేక్ క్యాచర్ క్వార్టర్స్ లో విస్తృతంగా వెతుకుతుండగా ఆరడుగుల త్రాచుపాము అతని కంటపడటంతో వెంటనే అతను దానిని పట్టుకోవడం జరిగింది. స్నేక్ క్యాచర్ మాట్లాడుతూ...ఈ త్రాచుపాము 6,7 సంవత్సరాల గల మగపామని చెప్పారు. దీనిని బంధించి అడవులలో వదిలిపెడతామని చెప్పారు.

# ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులకు గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపిన నెమళ్లూరు బుజ్జి

**శ్రీకాళహస్తి, మార్చి 14,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్**



శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నిర్మించిన నూతన గృహానికి శనివారం గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాక కార్యదర్శి నెమళ్లూరు బుజ్జి హాజరై ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులకు గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన ప్రముఖ మోడరన్ పెయింటింగ్ కళాకారుడు మొర్కొండ చంద్రశేఖర్ రూపొందించిన పెయింటింగ్‌ను ఎమ్మెల్యే దంపతులకు బహుకరించారు. పెయింటింగ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ కళాకారుడు మొర్కొండ చంద్రశేఖర్‌ను అభినందించారు.

# ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రభుత్వ ప్రతినిధి జయరాంకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు


**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**



ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రభుత్వ ప్రతినిధి గా నియమితులైన కోమటి జయరాంకు చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రవాసాంధ్రుల వారధి, తెలుగు తేజం కోమటి జయరాంను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధిగా నియమించిన సందర్భంగా విజయవాడలో జరిగిన ఆయనకు ఆత్మీయ అభినందన సభ జరిగింది. ఈ సభకు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్, జయరాం కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

# పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**శ్రీకాళహస్తి, మార్చి-14,గాయత్రి వార్తలు**



జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని పార్టీ కార్యాలయం నందు వీర మహిళలు, జన సైనికులు, ఉద్యమి సభ్యత్వదారులు, జనసేన నాయకులు జనసేన పార్టీ జెండాను ఎగరవేసి, కేక్ కటింగ్ చేసి తదనంతరం రామచంద్రాపురం గ్రామం, శివనాదిపాలెం పంచాయతీ, పొయ్య పంచాయితీ, చిట్టత్తూరు పంచాయతీ నందు పార్టీ జెండాను ఎగరవేసి, పొయ్య గిరిజన కాలనీలో అన్న వితరణ చేసి గిరిజనుల సమక్షంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఒక పండుగలాగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, జన సైనికులు, ఉద్యమ సభ్యత్వదారులు పాల్గొనడం జరిగింది.

# గృహావసరాల కోసం వంటగ్యాస్ కొరత లేదు

## – ప్రకటించిన భీమవరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**



ప్రస్తుతం గృహ అవసరాలకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేదని భీమవరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్పష్టం చేశారు. అయితే కమర్షియల్ గ్యాస్ సరఫరా కొంత తగ్గడంతో రెస్టారెంట్లు, హోటళ్లు, ఇతర వాణిజ్య సంస్థలు కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గృహ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా గ్యాస్ సిలిండర్ల సరఫరా కొనసాగుతున్నదని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో గ్యాస్ బుకింగ్‌కు 25 రోజుల గడువు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల గడువు నిర్ణయించినట్లు చెప్పారు. ప్రస్తుతం గృహ అవసరాలకు బుక్ చేసిన రెండు రోజుల్లోనే గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 49 గ్యాస్ ఏజెన్సీలు పనిచేస్తున్నాయని, అందులో హెచ్‌పీసీఎల్‌కు 24, ఐఓసీఎల్‌కు 20, బీపీసీఎల్‌కు 5 ఏజెన్సీలు ఉన్నాయని వెల్లడించారు. జిల్లాలో సుమారు 56 వేల బుకింగ్స్ పెండింగ్‌లో ఉండగా ప్రస్తుతం 23,335 గ్యాస్ రీఫిల్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదనంగా ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీలు 32,392 సిలిండర్ల కోసం ఇండెంట్ పెట్టినట్లు చెప్పారు. ప్రస్తుత యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో భయాందోళనల కారణంగా వినియోగదారులు సాధారణం కంటే మూడు రెట్లు ఎక్కువగా గ్యాస్ బుకింగ్స్ చేస్తున్నారని తెలిపారు. గ్యాస్ కొరత ఉందనే వదంతులను నమ్మకుండా ప్రజలు సహకరించాలని కోరారు. ఇప్పటికే ఒక సిలిండర్ ఉండగానే మరో సిలిండర్ బుక్ చేయడం వల్ల కొంత గందరగోళ పరిస్థితి ఏర్పడుతున్నదని తెలిపారు. అధికారులు నిర్వహించిన తనిఖీలలో వాణిజ్య సంస్థల్లో అక్రమంగా వినియోగిస్తున్న 93 గృహ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకుని 6ఏ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లా ప్రజల గ్యాస్ సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టర్ కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ 81216 76653 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెంబర్ ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఏజెన్సీలు ప్రస్తుత పరిస్థితిని అవకాశంగా తీసుకుని గ్యాస్ రశీదులో ఉన్న ధర కంటే ఎక్కువగా వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హాస్పిటల్స్, వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలు, విద్యాసంస్థలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా గ్యాస్ సిలిండర్ల సరఫరా జరుగుతున్నదని తెలిపారు. ప్రస్తుతం కమర్షియల్ గ్యాస్ సరఫరా కొంత తగ్గడంతో చిన్న హోటళ్లు, రెస్టారెంట్లు తాత్కాలికంగా మూసివేయడం లేదా ప్రత్యామ్నాయ వంట సామాగ్రిని ఉపయోగిస్తూ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం అమలు

## – ప్రధాని, సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం

**శ్రీకాళహస్తి, మార్చి 14,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్**



రైతులకు ఆర్థికంగా అండగా నిలుస్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు. ‘అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్’ పథకం కింద మూడో విడతగా రైతుల ఖాతాల్లో రూ.6,000 జమ కావడంతో రైతు కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసిందని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణ పొలిమేరలో ఉన్న పంట పొలాల్లో నిల్చుని ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి ‘అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్’ పథకం కింద రైతులకు మొత్తం రూ.8,985.41 కోట్లు అందుతున్నాయని తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.6,560.18 కోట్లు, కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.2,425.23 కోట్లు అందుతున్నాయని వివరించారు. గత ప్రభుత్వ కాలంలో రైతులకు ఏడాదికి కేవలం రూ.7,500 మాత్రమే అందేదని, ప్రస్తుతం ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.14,000 అందజేస్తోందని తెలిపారు. రైతు సంక్షేమం కోసం సాగునీటి ప్రాజెక్టుల పనులు కూడా వేగవంతం అవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డా.జి. దశరథాచారి, గాలి చలపతి నాయుడు, వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు యం. సుబ్బయ్య, బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, బీసీ విభాగం తిరుపతి పార్లమెంట్ నాయకుడు తీర్థం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ లో 450కేసులు పరిష్కారం

## – తెలిపిన జూనియర్ సివిల్ జడ్జి మధుబాబు

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**



చింతలపూడి మార్చి 14వ తేదీన జరిగిన మెగా లోక్ అదాలత్ లో 450 కేసులు పరిష్కారం చేయబడ్డాయని జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ మధుబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాలు ప్రకారం శనివారం నాడు కోర్టు ఆవరణలో జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ పెండింగ్ కేసులు పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని సూచించారు. మెగా లోక్ అదాలత్ లో క్రిమినల్ సివిల్ బ్యాంక్ రికవరీ చెక్ బౌన్స్ బిఎస్ఎన్ఎల్ రికవరీ కుటుంబ తగాదాలు మనోవర్తి ప్రామిసరీ నోట్ కేసులు పరిష్కారం చేయబడ్డాయి అని తెలిపారు. చింతలపూడి ప్రోహిబిషన్ ఒ ఎక్సైజ్ స్టేషన్ కు సంబంధించిన కేసులలో, రికవరీ మొత్తం 81.440/- ఇతర కేసుల రికవరీ కలిపి మొత్తం రూ. 50.36.496/- రూపాయలు అపరాధ రుసుమును చలానా ద్వారా గవర్నమెంట్ కు చెల్లించి , అన్ని కేసులను కాంపౌండ్ చేయబడినట్లు తెలిపారు. అదే విధంగా రాజీ చేసుకునే వారు ప్రతి రోజు ఫ్రీ లోక్ అదాలత్ సెట్టింగ్స్ నిర్వహిస్తున్నారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా విలువైన సమయము డబ్బు ఆదా అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే మాణిక్యాలరావు, అడ్వకేట్ బి నాగేశ్వరరావు, పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ నిధులు విడుదల

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**




చింతలపూడి నియోజవర్గంలోని 36818మంది రైతు సోదరుల ఖాతాలో 20.51 కోట్లు వారి ఖాతాలకు జమ చేసినట్లు ఎమ్మెల్యే రోషన్ కుమార్ తెలిపారు. లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో ఏర్పాటు చేసిన రైతు సదస్సులో ఈ మేరకు పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ మూడో విడత చెక్కును ఎమ్మెల్యే రోషన్ కుమార్ రైతులకు అందజేశారు. తమ ప్రభుత్వం రైతన్నలను ఆదుకొని, వారి ఆర్థిక అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తోందని అన్నారు. పంటలకు గిట్టుబాటు ధర, ఇన్పుట్ సబ్సిడీ వ్యవసాయ యాంత్రీకరణ వంటి అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని త్వరలో కార్యరూపం దాల్చినున్నట్లు రోషన్ కుమార్ పేర్కొన్నారు. ఈ రైతు సదస్సుకు చింతలపూడి నుండి పెద్ద ఎత్తున రైతులు సోదరులు వాహనాలలో తరలి వచ్చారు

# హెల్మెట్ వాడకంపై స్పెషల్ డ్రైవ్



**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**

చింతలపూడి లో శనివారం సాయంత్రం పోలీసులు హెల్మెట్ వాడకం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ కుమార్ హెల్మెట్ లేకపోతే జరిమానా విధించడం లేదు మీ ప్రాణ రక్షణ మాకు ముఖ్యం అంటూ హెల్మెట్లను కొనుక్కొని ధరించాలని వాహనదారులకు అవగాహన కల్పించారు. అనంతరం హెల్మెట్ లేని వాహనదారుల చేత హెల్మెట్లను కొనుగోలు చేయించి హెల్మెట్లు ధరింప చేయించారు.

# బాలికల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వ ముందడుగు అభినందనీయం: టిడిపి నాయకులు

మార్చి-14,గాయత్రి వార్తలు

బాలికల ఆరోగ్యరక్షణకు గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్పివి టీకాలను ఎన్డీఏ కూటమి నేతృత్వంలోని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు జాగ్రత్త చర్యగా ప్రవేశపెట్టడం అభినందనీయమని మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, మాజీ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, ఉప సర్పంచ్ పాములపాటి నరసయ్య అన్నారు మండల కేంద్రంలోని సి.ఎస్.పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 సంవత్సరాల బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం శనివారం హెచ్పీవీ టీకాలు వేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మురళి సమక్షంలో వైద్య సిబ్బంది ఈ టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, మండల మాజీ టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, ఉప సర్పంచ్ పాములపాటి నరసయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు





మాట్లాడుతూ ముఖ్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గర్భాశయ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధిని ముందుగానే నివారించేందుకు 14 సంవత్సరాల లోపు బాలికలకు హెచ్పీవీ టీకాలు వేయించడం ఎంతో ప్రాముఖ్యత కలిగిన నిర్ణయమని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం మహిళల ఆరోగ్య రక్షణకు దోహదపడుతుందని అన్నారు అనంతరం వైద్యాధికారి డాక్టర్ మురళి మాట్లాడుతూ మండల పరిధిలో 14 సంవత్సరాల వయస్సు గల బాలికలు సుమారు 180 మంది ఉన్నారని తెలిపారు అందులో భాగంగా శనివారం మొదటి దశలో 12 మంది బాలికలకు హెచ్ పి వి టీకాలు వేసామని అన్నారు ప్రతి వారంలో ఒకరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ మండలంలోని బాలికలందరికి టీకాలు అందేలా చర్యలు తీసుకుంటామని, 14 సంవత్సరాల వయసు గల బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమానికి సహకరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు

# దుగ్గిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అకస్మిక మరణం బాధాకరం ఎమ్మెల్యే ఉగ్ర

మార్చి-14,గాయత్రి వార్తలు



మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన దుగ్గిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అకస్మిక మరణం బాధాకరమని కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఇటీవల ఆయన మృతిచెందిన విషయం తెలిసి శనివారం ఉప్పలపాడు గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కోవిలంపాడు లో సియంరిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ





## - పాల్గొన్న టిడిపి నాయకులు

మార్చి-14,గాయత్రి వార్తలు

మండలంలోని కోవిలంపాడు గ్రామంలో ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు కోవిలంపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి సమక్షంలో టిడిపి నాయకులతో కలిసి మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, మాజీ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు నాగిశెట్టి చిన్న మాలకొండయ్య శనివారం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా కోవిలంపాడు గ్రామానికి చెందిన భూమిరెడ్డి సూర్యనారాయణ మరియు పోలవరపు రవి లకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ వైద్య చికిత్స కోసం ప్రభుత్వం అందించిన ఈ సహాయం వారి కుటుంబానికి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందని అన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పార్టీలకతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అవసరమైన వారికి ఆర్థిక సహాయం అందిస్తూ, ప్రజలకు కష్ట సమయంలో ప్రభుత్వం అండగా నిలవడం గొప్ప విషయమని అన్నారు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రజల సమస్యలను గుర్తించి అవసరమైన సహాయాన్ని అందించడంలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తున్నారని కొనియాడారు. ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలు చేరేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంచిని తెలిపారు. పేద కుటుంబాలకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక భరోసా కల్పించడం టిడిపి తోనే సాధ్యమని కొనియాడారు ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు డి మోహన్ రెడ్డి, నారాయణస్వామి దేవస్థానం మాజీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, మాజీ గ్రామ టిడిపి అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, పోకల మాల్యాద్రి, సంధలూరి బాలకాశయ్య తదితరులు పాల్గొన్నారు

# శీలంవారిపల్లి లో 21 న రాష్ట్రస్థాయి ఆర్సిసి క్రికెట్ టోర్నమెంట్

మార్చి-14,గాయత్రి వార్తలు




మార్కాపురం జిల్లా, చంద్రశేఖరపురం మండలం శీలంవారిపల్లి గ్రామంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని రాష్ట్రస్థాయి 23వ ఆర్సీసీ క్రికెట్ టోర్నమెంట్ ను ఈ నెల 21న కనిగిరి మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు ప్రారంభించనున్నట్లు ఆర్సీసీ క్రికెట్ కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ క్రికెట్ పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు మొదటి బహుమతిగా కదిరి ప్రకాశరావు అండ్ బ్రదర్స్ తరపున రూ. 75,116 నగదు మరియు షీల్డ్, ద్వితీయ బహుమతిగా మాజీ ఎంపీటీసీ మునగల వెంకట నారాయణరెడ్డి మరియు మునగల ప్రవీణ్ కుమార్ రెడ్డి తరపున రూ.45,116 నగదు మరియు షీల్డ్, తృతీయ బహుమతిగా కదిరి రత్నం కుమారుడు శివ తరపున రూ.25,116 నగదు మరియు షీల్డ్, చతుర్థ బహుమతిగా రావూరి నారయ్య జ్ఞాపకార్థం కుమారులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు తరపున రూ.15,116 నగదు మరియు షీల్డ్ అందజేయనున్నట్లు తెలిపారు. టోర్నమెంట్ కు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ షేక్ ఖాజావలి (బొంబాయి జ్యువెలర్స్) రూ.4,116 నగదు మరియు షీల్డ్ ప్రకటించగా, ప్రతి మ్యాచ్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతిని కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇరగని చలపతి అందజేయనున్నారు. అలాగే బెస్ట్ బ్యాట్స్మన్, బెస్ట్ బౌలర్ బహునుతులను మూరం నారాయణరెడ్డి ప్రకటించారు. టోర్నమెంట్ నిర్వాహణలో భాగంగా గ్రౌండ్ శుభ్రపరిచే బాధ్యతను సర్పంచ్ బుజ్జి, టెంట్ మైకు సెట్టింగ్ దాత కొట్టే శ్రీనివాసులు (మేస్త్రి), క్రీడాకారులకు భోజన వసతి కల్పించిన దాతలు పిడుగు రామాంజయ్య జ్ఞాపకార్థం మనుమడు పోతంశెట్టి రాకేష్, లింగం కొండయ్య జ్ఞాపకార్థం కుమారులు దినేష్, మహేష్ అందిస్తున్నారు మినరల్ వాటర్ ను శంకరశెట్టి ఆదినారాయణ అండ్ బ్రదర్స్, ఉచిత మజ్జిగ పంపిణీ రావూరి రత్నం జ్ఞాపకార్థం కుమారులు కిరణ్, రాజేష్ చేపడుతున్నారు కరపత్రాలను ప్రచురించిన దాత షేక్ నాయబ్ రసూల్ అందజేశారు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన దాతలకు మరియు యూత్ ఫోర్సు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు టోర్నమెంట్లో పాల్గొనదలచిన జట్టు వెయ్యి రూపాయలు ఎంట్రీ ఫీజు చివరి తేదీ 20 లోపు నమోదు చేసుకోవాలని సూచించారు పూర్తి వివరాలకు ముడియాల గోపి (943355202) షేక్ సత్తార్ (7013898748) ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు

# తల్లి శిశు ఆరోగ్య సంరక్షణలో రాష్టానికే ఆదర్శం కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి





## - కనిగిరి ఎం ఎన్ సి ను సందర్శించిన పొన్నూరు జనజ వైద్య బృందం

## - కంగారు మదర్ కేర్ సేవలకు దేశవ్యాప్త గుర్తింపు

మార్చి-14,గాయత్రి వార్తలు

తల్లి శిశు ఆరోగ్య సంరక్షణ అందించడంలో కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రానికే దిక్సూచిగా మారుతోంది. ఇక్కడ అందుతున్న అత్యాధునిక వైద్య సేవలు, ప్రత్యేకించి మాతా శిశు సంరక్షణ యూనిట్ పనితీరును అధ్యయనం చేసేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వైద్య బృందాలు తరలివస్తున్నాయి. ఇందులో భాగంగా, శనివారం గుంటూరు జిల్లా పొన్నూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు చెందిన మెడికల్ ఆఫీసర్, జనరల్ ఫిజిషియన్ మరియు పిల్లల వైద్య నిపుణుల (పెడియాట్రిషన్)తో కూడిన ఉన్నత స్థాయి వైద్య బృందం కనిగిరి ఆసుపత్రిని సందర్శించింది. పొన్నూరు వైద్య బృందం కనిగిరి ఆసుపత్రిలోని విభాగంలో ఉన్న మౌలిక వసతులు, అధునాతన వైద్య పరికరాలు మరియు రోగులకు అందిస్తున్న సేవా విధానాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తక్కువ బరువుతో పుట్టిన శిశువులకు, తల్లులకు ఇక్కడ అందిస్తున్న ప్రత్యేక చికిత్సలు మరియు సంరక్షణ పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. తమ ఆసుపత్రిలో కూడా ఇదే తరహాలో మాతా శిశు సంరక్షణ యూనిట్‌ను బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై స్థానిక వైద్యులతో సుదీర్ఘంగా చర్చించారు.

### రాష్ట్రంలోనే తొలి 'కంగారు మదర్ కేర్' కేంద్రం:

స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రత్యేక చొరవ, అప్పటి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రోత్సాహంతో కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా 'కంగారు మదర్ కేర్' కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కేంద్రం ద్వారా అందుతున్న ఫలితాలు అద్భుతంగా ఉండటంతో, దీనిని 'కనిగిరి మోడల్'గా గుర్తిస్తున్నారు. కనిగిరి ఆసుపత్రిలో విజయవంతంగా నడుస్తున్న ఖవీజ మోడల్‌ను రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అమలు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మరియు స్పీకర్ రఘురామకృష్ణంరాజు గతంలో అసెంబ్లీలో సూచించారు. ఈ నేపథ్యంలోనే, కనిగిరి ఆసుపత్రి పనితీరును పరిశీలించేందుకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి వైద్య బృందాలు సందర్శనకు వస్తున్నాయి. తమ ఆసుపత్రి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం పట్ల కనిగిరి వైద్య సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఈదర వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న... బుర్రా మధుసూదన్ యాదవ్



మార్చి-14,గాయత్రి వార్తలు

కందుకూరు పట్టణంలో ఎస్ వి ఎస్ కల్యాణమండపంలో శనివారం కందుకూరు రూరల్ వైయస్ఆర్ సీపీ మండల పార్టీ అధ్యక్షులు ఈదర వెంకట రమేష్ అండ్ మానస కుమారుడు జ్యోతి ప్రకాష్ అండ్ దీపికల వివాహ కార్యక్రమంకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ ఆయన వెంట కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

***GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,*** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.